
# 'స్వయం'వరం'

ఇమంది రామారావు



**కారణాలడగొద్దు - బ్రహ్మానందానికి నాలుగు దశాబ్దాలు పూర్తయినా ఎందుకో పెళ్ళి చేసుకోవాలనిపించలేదు. ఆదివారం పెళ్ళిపందిరిలో 'వరుడు కావలెను' ప్రకటన చూసి ఎగిరి గంతేసినంత పనిచేశాడు. మరోసారి ... ఇంకోసారి కళ్ళు చిట్లించి... కళ్ళు పెద్దవి చేసుకొని మరీ చూశాడు.**

''డిటో మతం... డిటో కులం గల యువకుడు నలభై సంవత్సరాలు నిండిన యువతికి, నలభై సంవత్సరాలు వయసున్నా... అంతకన్నా అయిదు సంవత్సరాలు ఎక్కువున్నా.. తక్కువున్నా.. ఓ మోస్తరు అందగాడైనా పరవాలేదు. వ్యక్తిగత ఆస్తి అక్షరాలా అయిదు కోట్లు... ఇదికాక పిత్రార్జితం పట్నంలో సొంత బిల్డింగు, సొంత వూర్లో యాభై ఎకరాల పంటపొలం, భారీ ఫిక్సెడ్ డిపాజిట్లూ గల యువతికి 'వరుడు కావలెను' వివరాలకు సో అండ్ సో నెంబర్లలో సంప్రదించగలరు'' – ఇదీ ప్రకటన సారాంశం! మళ్ళీ మళ్ళీ చూశాడు. అక్షరం అక్షరం పట్టిపట్టి మరీ పరీక్షగా చూశాడు. అరచేతిని గట్టిగా గిల్లి నిజమేనని నిర్ధారణకొచ్చాడు.

బ్రహ్మానందం బ్రహ్మానందపడిపోయాడు.

అపుడే పెద్ద ఫంక్షను హాలు.. విద్యుద్దీపకాంతులూ... పచ్చని తోరణాలూ కనిపించసాగాయి. మంగళవాద్యాలూ... సన్నాయి మేళాలూ వినిపించసాగాయి. వెంటనే సో అండ్ సో ఫోన్ నెంబర్‌కి ఫోన్ చేశాడు. అవతలి వ్యక్తి ఫోన్ తీసి 'హలో' అంది. మృదుమధురంగా వుందా గొంతు.

''ఎక్స్‌క్యూజ్ మీ పేపర్లో ప్రకటన ఇచ్చిన వధువు మీరేనా?''

''యేస్...'' స్టయిల్‌గా అంది. అవతలి గొంతు చిట్టిబాబు వీణ మీటుతున్నట్లనిపించింది. గొంతే ఇంత బావుంటే మనిషెంత బావుంటుందో. తబ్బిబ్బయిపోయాడు. గాల్లో తేలిపోయాడు బ్రహ్మానందం.

'హలో.. మాడమ్! మీ పేరు తెలుసుకోవచ్చా?'' హస్కీగా అడిగాడు.

''వైనాట్? ... కల్పన!'' అదే శృతిలో చెప్పింది.

''కల్పనా అంటున్నారు. కొంపతీసి మీరు సినిమా యాక్టరు... కల్పనా...''

''అదేంకాదు.. అయామ్ డిఫరెంట్ కల్పన... మరి మీరు...?''

''దట్స్ ట్రూ... అయామ్ డిఫరెంట్ బ్రహ్మానందం?''

''దెన్ వై డిడ్ యూ కాల్ మీ?''

''మిమ్మల్ని పర్సనల్‌గా కలుసుకోవాలని!''

''ఇప్పుడు రాగలరా?''

నాకంటే తొందరగా వున్నట్టుంది అని మనసులో అనుకొని...

''సాయంత్రం... సంధ్యా సమయంలో.. ఓపెన్ టెర్రస్ మీద... ఓపెన్‌గా మాట్లాడుకుంటే బెటరేమో!'' అన్నాడు మెలికలు తిరిగిపోతూ –

''మా సెక్రటరీకి చెప్తాను. మీ నెంబరు మా కాలరయిడీలో రికార్డయి వుంటుంది. ఆయనకి నా ఎపాయింట్‌మెంట్ డీటైల్స్ తెలుస్తాయి. ఆయనే మీకు ఫోన్ చేస్తారు... సరేనా?'' అంటూ బ్రహ్మానందం సమాధానం కోసం ఎదురుచూడకుండా ఠక్కున ఫోన్ పెట్టేసింది కల్పన.

బ్రహ్మానందం గుండె గుబేల్మంది.

వామ్మో... ఇంత బిల్డప్ ఇచ్చిందేంట్రా బాబోయ్.. మధ్యలో ఒంటికాలు సొంఠిలింగం సెక్రటరీగాడెవరు? సెక్రెటరీకి ఈవిడగారికీ కనక్షనేంటీ? సెక్రెటరీ మాట ప్రకారమే నడుచుకొనేదైతే ... వాడితోనే సెటిలయిపోవచ్చు కదా... 'వరుడు కావాలి' ప్రకటన ఎందుకిచ్చినట్లు? బ్రహ్మానందం మనసు మనసులో లేదు.. ఆలోచనలు కందిరీగల్లా ముసురుకొంటున్నై... తిండి సహించడం లేదు. పోనీ కాస్సేపు నడుం వాలుద్దామంటే అంపశయ్య మీద పడుకున్నట్లుంది. కళ్ళు మూసినా... తెరిచినా.. కోట్లు.. కోట్లు కనిపిస్తున్నాయి. కల్పన మాటలే వినిపిస్తున్నాయి.

కాస్సేపట్లో బ్రహ్మానందం ఫోన్ మోగింది.

''హలో దిసీజ్ బ్రహ్మానందం!'' చిన్న బిల్డప్ ఇచ్చాడు ఫోన్ తీస్తూనే.

''మిమ్మల్ని ఫయివ్ టూ సిక్స్‌కి కల్పనా మేడమ్ కలవమన్నారు!''

'అది నేను ఫిక్స్ చేసిన టైమే... అంటే నన్ను ఫిఫ్టీపర్సంట్ యాక్సెప్ట్ చేసేసిందన్నమాట...' లోలోపలే మురిసిపోతూ... ఆనందాన్ని బైటికి ప్రదర్శించకుండా.

''ఓ.కె. సర్... తమరెవరో తెలుసుకోవచ్చా?''

''పి.ఎ. టూ కల్పనా మేడమ్!'' అంటూ చటుక్కున ఫోన్ కట్ చేశాడు. ఇందాకా కల్పనా అలాగే చేసింది. బహుశా ఇలా మాట్లాడుతూ మధ్యలో కట్ చేయడం వారి అలవాటేమో – అయినా మరో నాలుగు ముక్కలు మాట్లాడితే అతగాడి సొమ్మేం పోతుంది? గొప్పోళ్ళ ఇంట్లో కుంటిగుర్రం కూడా మింటికెగురుతుం

దని అందుకే అంటారు కామోసు – అయినా వీడెన్ని గంతులేస్తే మనకేం? మన 'గురి' తగలవలసిన చోట తగిలింది. కోట్లు వూరికే వస్తాయా? అయిదారు గంటల్లో కోట్లకు అధిపతి కాబోతున్నాడు. తన జాతకచక్రం పేలిపోబోతుంది. ఒంటిమీద గుడ్డ నిలవడం లేదు. అయిదు గంటలు త్వరగా అయిపోతే బావుణ్ణు... వాచీలో ముల్లైతే గిరుక్కున తిప్పేయగలడు గానీ... ఇక్ష్వాకుల కాలంనాటి గోడ గడియారంలో ముల్లు తిరగదూ? సెకండ్ల ముల్లు మరీ మొండికేస్తూ.. మారాం చేస్తూ... కదల్లేక .. కదల్లేక్కదులుతుంది.

నాలుగున్నరయింది.

అప్పటికే ట్రిమ్‌గా తయారైపోయి అద్దంలో ముఖం చూసుకున్నాడు. చూస్తున్న ప్రతిసారీ అద్దం వెక్కిరిస్తున్నట్టుగానే అనిపించింది. మనసు ఎదురు తిరుగుతున్నట్లనిపించింది. మనసు ప్రశ్నించింది.

''ఒరేయ్ బ్రహ్మానందం! నీ నెత్తిమీద బొచ్చేదిరా?''

''బొచ్చే కదా... దానికి విలువ లేదు!''

''మరి మూతిమీద మీసం ఏదీ?''

''రంగేసినపుడు మూతికి ఎలర్జీ వస్తే.. సాంతం తీసేశాను!''

''మరి నీ కళ్ళకింద నల్లటి మచ్చల సంగతి?''

''మరీ అంత డీప్‌గా పోదులే!''

''ఒకవేళ పోతే!''

''పోతే నేనే పోతాను.. నీకేం? నువ్వింకేం అడగద్దు.. నేను చెప్పద్దు... నాకు టైమ్ లేదు. బాయ్ అంటూ మనసుకి గుడ్‌బై చెప్పేసి.. బైక్‌మీద బయలుదేరాడు.

సైనిక్‌పురిలో కల్పన ఇల్లు. ఓ పాతబడ్డ రాజభవనంలా వుంది. బైట ఏవో ఒకటి రెండు కార్లు ఆగినట్టున్నాయి. కోట్లు విలువచేసే లంకంత ఇల్లు. బైక్ పార్క్ చేసి లోపలికెళ్ళాడు బ్రహ్మానందం. లోపల పోర్టికోలో నాలుగు కార్లున్నాయి. తైలవర్ణ చిత్రాలు వారి గత వైభవాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ఇంత పెద్ద ఇంట్లో ఎవరూ లేకపోవడమేమిటి? బ్రహ్మానందానికి బ్రహ్మాండమైన సందేహం.

''యు ఆర్ మిస్టర్ బ్రహ్మానందం!'' సన్నగా.. గడకర్రలా వున్నతను బ్రహ్మానందంకేసి పళ్లికిలిస్తూ పలకరించాడు.

''యు ఆర్.. మిస్టర్ సెక్రటరీ!'' అంటూ చేయి చాచి కరచాలనం చేశాడు, తనే బ్రహ్మానందం అన్న విషయాన్ని కన్‌ఫర్మ్ చేస్తూ.

''ప్లీజ్ బి సీటెడ్... సాధ్యమైనంత సౌమ్యంగా అన్నాడు సెక్రెట్రీ.

''థాంక్యూ!'' సోఫాలో బట్టలు నలక్కుండా కూలబడ్డాడు. హాల్లో పైన విమానమంత ఫేనుంది. అది తిరగడం లేదు. ఉక్కపోస్తుంది. ఉక్కపోస్తుందన్న బాధ కాదుగానీ... మొహానికి మొత్తుకున్న క్రీములూ... పౌడర్లూ ఎక్కడ కరిగిపోయి చెరిగిపోతాయేమోనన్న బాధ. పైగా పెర్‌ఫ్యూమ్ చెమట కంపు కొడుతుంది. ఎక్కడ వ్యవహారం బెడిసికొడుతుందేమోనన్న బాధ. అయిదు నిముషాల భారంగా గడిచాయి. బ్రహ్మానందం వాచీ చూసుకున్నాడు. సరిగ్గా అయిదు గంటలయింది.

''మాడమ్ తన బెడ్‌రూమ్‌లో వున్నారు. పిలుస్తున్నారు!'' సెక్రటరీ సన్నాయి నొక్కులు నొక్కుతూ సవినయంగా ఆహ్వానిస్తూ జారుకున్నాడు.

సరాసరి బెడ్‌రూంలోకే ఆహ్వానిస్తోంది. ఎంత దృష్టం! అవును మరి కలిసొచ్చే కాలమొస్తే... కరీనాకపూర్ లాంటి కూతురు రెడీగా వుంటుంది. బ్రహ్మానందం బెడ్‌రూమ్‌లోకెళ్ళాడు. చీకటిగా వుంది. డిమ్‌లైటు వెలుగుతోంది. మసక మసక చీకట్లో పాట గుర్తుకొచ్చి కూనిరాగం తీశాడు హుషారుగా.

''మీరేనా బ్రహ్మానందం'' ఆ చీకట్లో ... ఆమె పళ్లూ.. కళ్లూ తప్ప ఇంకేం కనపడ్లేదు.

''య్యేస్...!'' అన్నాడు కుర్చీ ఎక్కడుందో కనిపించక కాస్సేపు నిలబడే వున్నాడు – తడుముకుంటూ..

''కూర్చోండి!'' తన బెడ్ చూపిస్తూ అంది.

పుష్పక విమానమంత మంచం అది. ఆ మంచం మీద కల్పన కూర్చుంది. ఆమె కాళ్లదగ్గర బ్రహ్మానందం కూర్చున్నాడు. ఇద్దరి మధ్య కాసేపు మౌనం.

''ప్రకటన చూశారా?'' ఆమె గొంతులో రవంత సిగ్గు.

''కంఠస్థం చేశాను కూడా..''

''మీ అభిప్రాయం?''

''మీరు .. మీరు పిచ్చ.. పిచ్చగా నచ్చేశారు!''

''నిఝంగా?''

''మీమీద ఒట్టు! కొంచెం ముందుకు జరిగాడు. గుప్పున లైట్లు వెలిగాయి. బొగ్గుల బస్తా మీద పిండీ కళ్ళూ.. పిండి పళ్లూ పెయింటింగేసినట్లుంది.

''ఇప్పుడు చెప్పండి!'' తన విశ్వరూపాన్ని చూపిస్తూ అడిగింది.

బ్రహ్మానందం నఖశిఖపర్యంతం పరీక్షగా చూశాడు. ఆ భారీ పర్సనాలిటీ వెనుక దాక్కున్న సౌందర్య రహస్యమేమిటో అర్థం కాలేదు. ఊపి రాడలేదు. ఉక్కిరిబిక్కిరయిపోతున్నాడు.

''నేను మీకు నచ్చేనా?''

''ఆ మాట ముందే చెప్పేనుగా!''

''నన్ను చూశాక్కూడా అదే మాట. కన్‌ఫర్మ్ చేస్తున్నారా?''

''చూడముందే కన్‌ఫర్మ్ చేసేశాను.''

''మీ బ్యాగ్రవుండ్ నాకనవసరం! నా బ్యాగ్రవుండ్ మీకనవసరం!''

''ఇప్పుడా ఫ్లాష్‌బ్యాకులన్నీ ఎందుకండి? నాకు రూపం కన్నా గుణం ప్రధానం!''

''ఫైన్. మీరు నా పట్ల ఎలా మసలుకుంటారో అందంగా చెప్పండి!'' అభ్యర్థనగా అడిగింది కల్పన.

సమాధానంగా పొయెటిగ్గా చెప్పాలనుకున్నాడు... క్షణం ఆలోచించి –

''ఓ గొప్ప ఆరాధకుడిలా ... అలా!'' అన్నాడు తన్మయత్వంలో తేలిపోతూ.

''ఇది నేను విన్న రొటీన్ డైలాగు.. సమ్‌థింగ్ డిఫరెంట్‌గా...''

బ్రహ్మానందానికి భావావేశం తన్నుకొచ్చింది.

''పప్పులో ఉప్పులా... కాలికింద చెప్పులా... కంటికి రెప్పలా... నీ మెడలో హారంలా... దబ్బలంలో దారంలా... అలా...''

''సూదిలో దారం కదా! దబ్బలం అనే మాట ఎందుకు వాడారు?''

''అబ్బే.. అదేం లేదండీ.. ప్రాసకోసం పాట్లు... దారం పక్కన 'ద'.. దబ్బలం బావుంటుందని చేర్చాను... జస్ట్‌వెరయిటీ కోసమంతే!''

బ్రహ్మానందం నఖశిఖ పర్యంతం పరీక్షగా చూశాడు. ఆ భారీ పర్సనాలిటీ వెనుక దాక్కున్న సౌందర్య రహస్య మేమిటో అర్థం కాలేదు. ఊపి రాడలేదు. ఉక్కిరిబిక్కిరయి పోతున్నాడు.


# URGENTLY WANTED

**A Leading SSI, (P) Ltd, MNC, ISO 9001, 9002 Engg.,& IT, BPO's Companies Requires F / Exp.M / F Candidates ( Age 18to36 )**

| | | |
|---|---|---|
| All M.E., BE, Dip MBA, MCA, MIB, MBE | Q/C, Prodn. Engineers, Administrators Managers, Programmers, CNC Optr. | Rs. 9,500 to Rs. 25,500 PM |
| All ITI Trades | Technicians, Workers, Supervisors | Rs. 6,500 to Rs. 15,500 PM |
| Any Degree UG & PG | Off. Asst. Accts, Clerks Computer Operator, Supervisor | Rs. 6,000 to Rs. 12,000 PM |
| Any Degree, Dip. | BPO, Call Center | Rs. 9,000 to Rs. 25,500 PM |
| 8th, 10th, 12th, PUC, PDC, JOC, JODC, SSC, Inter, Matric, CBSE | Industrial Worker, Office boys Export Garments Worker, Textiles, Machine Operator | Rs. 4,500 to Rs. 12,500 PM |

**Working Place : Coimbatore, Tirupur, Bangalore, Hosur, Hyderabad, Chennai, Vizak. Apply Bio- Data by Registered Post, Courier or Fax with in 15 days. Final Year Students / Result Waiters / Arrears Can also Apply**

**SSI ENGG.**


HRD Govt. of India R/C. No. : AYCPS4208GST001

**231, 3rd STREET, GANDHIPURAM, COIMBATORE - 641 012. Tamil Nadu**

**Mobile : 098433-33399, 098945-33399**

**Ph : 0422- 4371599, 4371699, 4374399 Fax : 0422 - 4373499**

**e-mail : ssiengg@sify.com**




"ఇప్పుడు మీరు నాకు నచ్చారు. ఇదిగో తాళి బొట్టు!"

దిండుకింద దాచుకున్న తాళిబొట్టు తీసి అందించింది.

బ్రహ్మానందం గుండె ఆగినంత పనైంది. ఆకాశమంత పందిరి. భూదేవి అంత పీట.. దాసదాసీ జనంతో.. బంధుమిత్ర సపరివార సమేతంగా.... భాజాభజంత్రీలతో.. బఫే డిన్నర్లతో జరుగుతుందనుకున్న పెళ్ళి.. ఇలా... ఒంటరి గదిలో.. బిక్కుబిక్కుమంటూ దిక్కులేని దయనీయమైన స్థితిలో జరుగుతుందనుకోలేదు. అయితేనేం? కోట్లు వొస్తున్నై!

"ఏవిటాలోచిస్తున్నారు?"

"అబ్బే... మన పెళ్ళికి ఎవరూ... సాక్షుల్లేకుండా..."

"మనస్సాక్షిని మించిన సాక్ష్యం మరొకటుంటుందా?"

"వుండదు.. డెఫినిట్‌గా వుండదు!"

"అయితే... ఏ సంకోచం లేకుండా తాళి కట్టండి!" ఆర్డరు జారీచేసింది.

తాళిబొట్టందుకున్నాడు. అరకేజీ బరువుంది. ఆశపడి చేయించుకున్న తాళిబొట్టు ఆమాత్రం బరువు లేకపోతే ఎలా? ఆలోచిస్తూనే కల్పన మెళ్ళో మూడు ముళ్ళు వేసేశాడు.

ఎందుకో చేతులు వణికాయి.

గుండె వేగం ఎక్కువైంది. గుండె లబ్‌డబ్ మనకుండా డబ్బు... డబ్బు అంటూ కొట్టుకుంటోంది. అప్రయత్నంగా కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి. మలకాపురం పలకంత గదివున్నా గాలి చొరబడేందుకు చోటులేదు. ఏ.సీ. వుంది. వెయ్యలేదు. ఫేనుంది – ఆన్ చెయ్యలేదు. తడిసి ముద్దయిపోయాడు. వున్న ఒక్కలైటూ ఆరిపోయింది. కల్పన గారి కబంధ హస్తాల్లోనే స్విచ్చులన్నీ వున్నై.

'అదేవిటి లైటార్పేసింది... కొంపదీసి ఇపుడే శోభనం మొదలుపెట్టమంటుందా?" కంగారుపడిపోయాడు. అది గమనించిన కల్పన –

"బాగా టెన్షను పడుతున్నట్టున్నారు. కాస్త రిలాక్సవ్వండి! పక్కన చోటిచ్చింది కాస్త అటు జరుగుతూ. బ్రహ్మానందం కుడితిలో పడ్డ ఎలకలా గింజుకుంటున్నాడు. ఇంకాస్సేపట్లో కల్పన గురక వినిపించింది.

"ఆహా! ఈ సౌలభ్యం కూడా వుందా తల్లీ!" నెమ్మదిగా లేచి ఫేను వేయబోయాడు.

"ఫేనుంటే నాకు నిద్రపట్టదు డాళింగ్..." మత్తుగా అంది.

"డాళింగా.. దీన్నే వాతలేని వెన్న పూయడమంటారు. వామ్మో... ఇదెక్కడి శాల్తీరా బాబోయ్. లైట్లుంటే నిద్రపట్టదు. ఫేనుంటే నిద్రపట్టదు. ఆ ఏ.సీ. ఆన్‌చేసి ఎన్ని యుగాలైందో.. ఖర్మ కాకపోతే ఎందుకింక క్విక్కుమారేజా – ఆఘమేఘాల మీద పరుగెత్తుకొచ్చింది ఇందుకేనా?" పరిపరి ఆలోచనలతో పిచ్చిపట్టినట్లు దొర్లాడు. అవతలి శాల్తీ ఉలుకూ పలుకూ లేదు. పారిపోవాలనిపించింది. నెమ్మదిగా మంచం దిగి.. పిల్లిలా చప్పుడు చేయకుండా బైటికి వెళ్ళబోయాడు.

"పారి... పోవాలని చూస్తున్నారేమో.. ఈబంగ్లాలో అన్ని గదులకీ మైక్రోవేవ్ కేమెరా వుంది. అఫ్‌కోర్స్ ఈ గదిలోనూ వుంది. మన పెళ్ళి ఆల్రెడీ రికార్డయి వుంది. పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని వచ్చి పడుకోండి!" బ్రహ్మానందం రెక్కపుచ్చుకొని చటుక్కున లాగింది. పెనుతుపాను తాకిడిలా అనిపించింది ఆమె లాగుడు. బెడ్‌మీద కల్పన పక్కలో పడ్డాడు. అసలే షుగరూ – బీపీ కూడా వుంది.

ఆరయింది. ఆకలి మొదలయింది. లేచి కూర్చున్నాడు.

"ఏవయ్యింది?"

'వార్నాయనో... చీమ చిటుక్కుమంటే మెలకువొచ్చేస్తుందేంట్రోయ్ భగవంతుడోయ్'. లోలోపలే వాపోయాడు. కడుపు నకనకలాడుతోంది.

"ఏవయ్యిందని అడుగుతుంది మిమ్మల్నే!" గద్దించింది.

"కడుపులో ఎలకలు పరుగెడుతున్నట్టుంటేనూ..!"

"ఆకలిగా వుందని డైరెక్ట్‌గా చెప్పచ్చుగా!"

"ఇంచుమించు అదే!"

"ఈ పాలు తాగండి!" పక్కనే వున్న పాలగ్లాసందించింది.

ఉగ్గుగిన్నెడు పాలవ్వి.. ముక్కులో పోసుకున్నా ఏమూలకో వస్తాయి. గుటుక్కుమనిపించాడు.

"అక్కడ పళ్ళున్నాయి తినండి!"

వెండిపళ్ళెంలో.. వందలాది కండచీమల మధ్య... మూడో నాలుగో ద్రాక్షపళ్ళున్నాయి. వీటిని పళ్ళంటారా? అవ్వి తినాలా? ఆలోచిస్తున్న బ్రహ్మానందానికి అప్రయత్నంగా బీపీ రెయిజయిపోయింది.

"మీ ఇంట్లో వంట వుండదా?" ధైర్యం చేసి అడిగేశాడు.

"కావాలనుకుంటే వుంటుంది. వద్దనుకుంటే వుండదు!"

"నాక్కావాలి!"

"అయితే చేసెయ్యండి!"

"ఏవిటీ.. నేను వంట చెయ్యాలా? ... నాకు రాదు!"

"అయితే పస్తే...!"

"పస్తా.. ఆకలితో మాడి ఛస్తాను!"

"మిమ్మల్నంత తేలిగ్గా చావనివ్వనుగా.. నా ప్రాణాలిచ్చయినా కాపాడుకుంటాను!"

"మళ్ళీ... ఇదో అంబరు ఫిటింగా!" ఉక్రోషంగా అన్నాడు.

"కొత్తగా పెళ్ళయిన దంపతులకి... ఆకలీ దప్పికలుండకూడదండీ! పగలూ రాత్రీ తెలీకూడదు. మనముందు ఈ ప్రపంచమంతా శూన్యంలా అనిపించాలి!"

"నాకు టోటల్‌గా ... నా జీవితమే శూన్యమనిపిస్తోంది!"

"అది మీ ఊహ! ఇది జీవితం! నేనింతవరకూ ఎదురుచూస్తున్న నా కలల రాకుమారుడు మీరు! కాలయాపన చెయ్యకుండా ఏవైనా తియ్యని కబుర్లు చెప్పండీ!" మత్తుగా దగ్గరకు లాక్కుంది. పూతన చేతిలో బాలకృష్ణుడిలా వుంది బ్రహ్మానందం పరిస్థితి. గాఢంగా కౌగిలించుకుంది. గిలగిల్లాడిపోయాడు. బలవంతంగా విదిలించుకున్నాడు.

"ఇది మోసం.. దగా!" గట్టిగా అరిచాడు.

"ఏది మోసం.. ఏది దగా.. ప్రకటన చూసే వచ్చారుగా!"

"ప్రకటనలో నీకు అయిదు కోట్లు వ్యక్తిగత ఆస్తి వుంది!"

"అది నిజమేగా!"

"ప్రకటనలో నీకు ఇల్లూ పొలాలూ వున్నాయి!"

"మరి వున్నాయిగా!"

"ప్రకటన చూసి ... మీకు కార్లూ బస్సులూ వున్నాయనుకున్నాను!"

"బైట చూళ్ళేదూ?"

"మరి డ్రైవర్లూ.. మందీమార్బలం.. అంతా లేరేం?"

"మన సంసారాన్ని మనమే చక్కదిద్దుకుంటాం... మన కార్లను మనమే నడిపించుకుంటాం.. దీనికంత సీరియస్సవుతారెందుకు?"

"ఇన్ని కోట్ల ఆస్తిపరురాలింట్లో ఒక్క మగపురుగు గానీ... ఆడ కీటకం గానీ లేదు... ఎందుచేత?"

"మీరు నేనూ వున్నాంగా!"

"ఏవిటీ... నేను పురుగూ – నువ్వు కీటకమున్నా?"

"మీరెలా అనుకుంటే అలా!"

"ఇప్పుడు... ఇప్పుడు నా భవిష్యత్తేంటి?"

"అది మీ చేతుల్లో వుంది!"

"ఇదన్యాయం... అక్రమం... నేరం.. ఘోరం. ప్రకటనలో ఈ వివరాలు ప్రకటిస్తూ... మీ ఫోటో వేసుం

డొచ్చుకదా... మీ సుందర సుకుమార లావణ్యాన్ని చూసి ఇంతదూరం వచ్చేవాడ్ని కానుగా!"

"మీరు నాకోసం వచ్చారా? నా ప్రాపర్టీ కోసం వచ్చారా!"

"పోనీ ఆ ప్రోపర్టీ అయినా... నా పేరున రాసి ఛస్తారా?"

"కూల్‌డవున్ డాళింగ్! రాస్తే ఎందుకు చస్తాను? ఛస్తే ఎలా రాస్తాను? ఇందులో చిన్న కరెక్షనుంది. మన పిల్లలకు సగం... వారి పిల్లలకు మిగతా సగం చెందేలా 'విల్లు' ఎప్పుడో రాసి లాకర్‌లో భద్రంగా వుంచాను"

"ఆహా! ఈ పుణ్యకార్యం కూడా జరిపించేశావా తల్లీ... మరి నా గతి?"

"మీకు నేనూ - నాకు మీరు!"

"అసలు.. అసలు ఈ ఇంట్లో నేనెందుకు పనికొస్తానో చెప్పు!"

"పనికి!"

"ఏం పనీ?"

"ఏవుందీ... ఇంటి పనులూ.. వంట పనులూ.. బ్యాంకు పనులూ... ఇంటి అద్దెలూ... పొలం పనులూ... ఆ పనులూ... ఈ పనులూ.. అయినా మన పనులు మనం చేసుకోవడంలో తప్పేం వుందండీ!"

"ఎంత చక్కగా చెప్పావు తల్లీ.. మరా సెక్రటరీ గాడేం చేస్తాడూ?"

"వాడ్ని తీసేశానుగా!"

"ఆ ఏర్పాటు కూడా చేసేశావా తల్లీ.."

"ఎందుకో మీరు ఎగ్జయిటయిపోతున్నారు... మీరు 'తాళి' కట్టకముందు ఏమన్నారో ... ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి!"

"ఈ సిచ్యుయేషన్లో నా పేరే గుర్తురావడం లేదు. అది కూడా తమరే సెలవియ్యండి!" నెత్తి బాదుకున్నాడు బ్రహ్మానందం.

కల్పన కళ్ళు మూసుకొని - బ్రహ్మానందం మాటలు గుర్తుకు తెచ్చుకుంటూ -

"పప్పులో ఉప్పులా.. కాలికింద చెప్పులా.. కంటికి రెప్పలా.. మెడలో హారంలా.. దబ్బులంలో దారంలా.. అలా... అలా... వుంటానన్నారు" సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ చెప్పింది.

"ఇంత భావావేశం నాలో వుండి చచ్చిందా తల్లీ..."

"వీడియో చూస్తారా?"

"వామ్మో... ఈ సౌలభ్యం కూడా వుందా? ఈమాత్రం భాగ్యానికేనా నాలుగు దశాబ్దాలు పరమ పవిత్రంగా కాపాడుకున్న బ్రహ్మచర్యాన్ని తాకట్టుపెట్టిందీ! ఈమాత్రం భాగ్యానికేనా పెళ్ళిపందిరిలో తమరు స్వయంవరం ప్రకటించిందీ!" పిచ్చిగా అరుస్తూ కాళ్ళు నిగడదన్ని పడుకున్నాడు.. వున్న బెడ్ లైటు కూడా ఆర్పేశాడు.

"గుడ్ - ఇపుడు మీరు నా దార్లోకొస్తున్నారు... దేన్నయినా పొదుపుగా వాడుకోవడం నాకిష్టం!"

"వీడియో చూస్తారా?"
"వామ్మో... ఈ సౌలభ్యం కూడా వుందా? ఈమాత్రం భాగ్యానికేనా నాలుగు దశాబ్దాలు పరమ పవిత్రంగా కాపాడుకున్న బ్రహ్మచర్యాన్ని తాకట్టుపెట్టిందీ! ఈమాత్రం భాగ్యానికేనా పెళ్ళిపందిరిలో తమరు స్వయంవరం ప్రకటించిందీ!"

అంది ప్రేమగా దగ్గరకు లాక్కుంటూ.

"ఇంకా పొదుపెందుకూ మదుపు - పూర్తిగా మానేస్తే పోలా!"

"ఇపుడు మీరు ఇంకా బాగా నచ్చారు!"

"నేను చచ్చాను!".. ఇద్దరి మధ్యా కాసేపు మౌనం.. బ్రహ్మానందం మస్తిష్కంలో ఆలోచనలు కందిరీగల్లా ముసురుకుంటున్నాయి.

"ఏవిటాలోచిస్తున్నారు డాళింగ్!" మత్తుగా అడిగింది కల్పన.

"ఏవీలేదు డాళింగ్... చీకటిని ఎంజాయ్ చెయ్యడం ప్రాక్టీస్ చేస్తున్నాను!" అన్నాడు సీరియస్‌గా... సిన్సియర్‌గా...

కల్పన పగలబడి నవ్వింది.

మూడు మాసాల తర్వాత...

బ్రహ్మానందం షుగరూ, బీపీ కంట్రోల్‌లోకొచ్చింది. బ్రహ్మానందం కల్పన కంట్రోల్లోకొచ్చాడు.

చెప్పద్దూ... కల్పన కూడా బ్రహ్మానందం కంట్రోల్లోకొచ్చింది.

కల్పన ప్రకటించిన స్వయం'వరం' - తనపాలిట 'వరం'గా మారినందుకు ఆచరణీయమైన, ఆరోగ్యప్రదమైన ఆలోచనలతో... ఆరోగ్యంగా వున్నందుకు బ్రహ్మానందం బ్రహ్మానందపడిపోయాడు మరి!

★

## పిల్లల్లో ఎత్తు పళ్ళు సరిచేసుకోవాలంటే 15 సం. వయస్సు దాకా ఆగాలా?

ఎత్తు పళ్ళు లేదా వంకర పళ్ళు మన జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. ఈ సమస్యకు ఎన్నో పరిష్కారాలు వున్నా ఇప్పటికీ ఎంతో మంది బాధపడుతూనే ఉన్నారు. ఈ సమస్య తరువాత తరం పిల్లలను కూడా పీడిస్తుందని తెలిసి ఎంతో మదనపడుతున్నారు. ఇది నిజం కూడా. ఎత్తు పళ్ళు రావడానికి సవాలక్ష కారణాలున్నా, వంశపారంపర్యంగా తల్లిదండ్రుల నుంచో లేదా దగ్గర బంధువుల నుంచో ఈ సమస్య పిల్లల్లో కూడా కనిపిస్తుంది. అందువల్లే తల్లిదండ్రుల్లో ఒకరికి గాని లేదా ఇద్దరికి గాని ఎత్తు పళ్ళు ఉంటే వారి పిల్లల విషయంలో మరింత జాగ్రత్త పడాలి. చిన్నప్పటి నుంచే దంత వైద్యునికి చూపిస్తుండాలి! డాక్టర్ సలహాతో ఎప్పుడు అవసరమని భావిస్తే అప్పుడు వెంటనే చికిత్స చేయించాలి.



చికిత్సకు ముందు



చికిత్సకు తరువాత

### తీవ్ర ప్రభావాన్ని చూపే దురలవాట్లు

ముఖ్యంగా చిన్నపిల్లల్లో కనిపించే దురలవాట్లు ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. ఉదాహరణకు నోట్లో వేళ్ళు పెట్టుకోవడం, పెదవులను కొరకడం, పెన్నులు, పెన్సిళ్ళు కొరకుతుండడం, ముక్కులో ఊపిరాడక నోటితో గాలి పీల్చడం వంటి ఎన్నో దురలవాట్లు ఎదుగుతున్న దవడలపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీంతో ముఖ కవళికలు మారి పిల్లలు వికారంగా కనిపిస్తారు.

### క్లిప్పులేసుకోవడానికి 14 సంవత్సరాల వయస్సు వరకు ఆగాలా?

అవసరం లేదు. దంత వైద్యం నెమ్మదిగా తన పంథా మార్చు కుంటోంది. ఇంకా చికిత్సా విధా నానికి వస్తే రెండు రకాలుగా ఆలోచించవచ్చు. ఒకటి పిల్లాడికి ఎత్తు పళ్ళున్నాయని తెలిసినా బాగా ఎత్తుగా తయారై అంటే అన్ని శాశ్వత దంతాలు మొలిచే దాకా 14-15 సం॥ వరకు వేచి ఉండి ఒక్కసారిగా అన్ని పళ్ళను వెనక్కి తీసుకుపోవడం.

ఇక రెండవ పద్ధతిలో అయితే పళ్ళు ఎత్తుగా వస్తాయని ముందుగా ఊహించ గల్గినప్పుడు (తల్లిదండ్రులను చూసి గాని, ఎముక ఆకృతిని చూసి గాని గుర్తించవచ్చు) వెంటనే స్పందించి చిగుర్లను, పళ్ళను ఎత్తు రాకుండా అక్కడికక్కడే అణచుకోవడం. ఇలా చేయడం వల్ల ఎన్నో లాభాలున్నాయి. పిల్లలు ఎత్తు పళ్ళతోనో లేదా వంకర పళ్ళతోనే 14 సంవత్సరాల దాకా ఉంటే తోటి పిల్లలచే వెక్కిరింతకు గురౌతారు. దీంతో తాము ఇతరుల కంటే తక్కువ అని న్యూనతా భావానికి లోనై మానసికస్థితిలో ఎన్నో మార్పులొస్తాయి. ఒంటరి తనానికి అలవాటు పడటం, చదువులో వెనుక బడటం చూస్తూనే ఉంటాం. ఇన్ని దుష్పరిణామాలు జరిగిపోయాక 15 ఏళ్ళకు ఎత్తు పళ్ళను సరిచేసినా జరిగిన నష్టాన్ని పూడ్చలేము.

### క్లిప్పులు చిన్నపిల్లలకేనా?

ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు పిల్లల్లో ఎత్తు పళ్ల లేదా పళ్ళ మధ్య సందులను సరిచేస్తున్నట్లే పెద్ద వారికి కూడా చేసుకోవచ్చు. కొన్నిసార్లు చక్కగా వున్న పలు వరుస కూడా వయస్సు పెరిగే కొద్దీ ముఖ్యంగా ఆడవారిలో పళ్ల మధ్య సందులొచ్చే అవకాశం ఉంది. వీరి కోసం ప్రత్యేకంగా తయారైన క్లిప్పులతో చెదిరిపోతున్న చిరునవ్వును కాపాడుకోవచ్చు.

## పార్థ దంత వైద్యశాల & రీసర్చ్ సెంటర్

మొదటి అంతస్తు, స్కిల్ స్పెక్ట్రమ్ కాంప్లెక్స్
టిటిడి కళ్యాణ మండపం ప్రక్కన, లిబర్టీ సెంటర్
హిమాయత్‌నగర్, హైదరాబాద్
Ph : 040 - 55991010, Cell :9346442644

ఆర్టీసి బస్టాండ్ వెనుక, శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.
Ph : 0877-2250555, 2250105

**FREE ONLINE CLINIC**

- ఎత్తు పళ్ళతో బాధ పడుతున్నారా ?
- విరిగిన పళ్ళతో నవ్వలేకున్నారా ?
- వంకర పళ్ళు మీ చిరునవ్వును పాడు చేస్తున్నాయా ?
- పళ్ళు ముత్యాల్లా మెరవట్లేదా ?
- చిగుళ్ళ నుండి రక్తం కారుతుందా ?
- పళ్ళు వదులవుతున్నాయా ?
- మరేదైనా దంత సమస్యలపై అనుమానాలు / అపోహాలున్నాయా ?

వెంటనే www. partha.org కి login అవండి. మీ ప్రశ్నలు వివరంగా రాయండి

24 గంటలలోపు ప్రముఖ దంత వైద్యులు కాస్మోటిక్ డెంటిస్ట్ **ప్రొ. డా. పి.వి. పార్థసారథి గారు** మీకు సమాధానాలిస్తారు.